క్లుప్తంగా

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ



పెద్దపంజాణి: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లలోని పౌష్టికాహారాన్ని గర్భిణులు క్రమం తప్పకుండా తీసుకోవాలని కోగిలేరు సర్పంచ్ రమేష్‌బాబు అన్నారు. శనివారం బసవరాజుకండ్రిగ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ కిట్లను పంపిణీ చేశారు.

ఘనంగా రైతు దినోత్సవం



సన్మానం అందుకున్న ఆదర్శ రైతులు

పలమనేరు: పట్టణ సమీపంలోని బీజేపీ కార్యాలయంలో జాతీయ రైతు దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. నియోజకవర్గంలోని 25 మంది ఆదర్శ రైతులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. నాయకుడు తాతయ్య మాట్లాడుతూ ఆదర్శ రైతులను రైతు దినోత్సవం సందర్భంగా ఏటా సన్మానిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బోదకాలు వ్యాధిని నిర్మూలించండి



రక్త పరీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

రొంపిచెర్ల: బోదకాల వ్యాధి నిర్మూలనకు పీహెచ్‌సీ వైద్యాధికారి దినేష్‌కుమార్ నాయక్ అన్నారు. ఆయన బోదకాల వ్యాధి రోగుల గుర్తింపునకు శనివారం రాత్రి గ్రామ పంచాయతీలో 300 మందికి రక్త నమూనాలు సేకరించారు. మాట్లాడుతూ బోదకాల వ్యాధికి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. క్యూలెక్స్ దోమ కాటు వలన బోదకాలు వ్యాధి వస్తుందన్నారు. మురుగునీటిలో ఈ దోమలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ విద్యా సాగర్, సీహెచ్‌వో కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సూపర్‌వైజర్ పంకజ, ఎంఎల్‌హెచ్‌పీలు గీతాశ్రీ, భారతి, ఆరోగ్య కార్యకర్తలు వెంకటేశ్వరి, గాయత్రి, సుమిత్ర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు నాటకాలను జనం నమ్మరు



బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి

పలమనేరు: చంద్రబాబు నాటకాలను జనం ఎప్పటికీ నమ్మరని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి స్పష్టం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ఓట్ల కోసం హంద్రీ–నీవా కాలువలో నీరు వదిలామంటూ ఈ ప్రాంతవాసులను ఏమార్చారని, అది గుర్తించే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వెల్లడించారు. మోటార్లతో పంపింగ్ చేసి డ్రామాలు చేసిన చంద్రబాబుకు ఇకపై ఎప్పుడూ ప్రజా తిరస్కారమే ఎదురవుతుందన్నారు. ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హంద్రీ–నీవా పనులను త్వరితగతిన పూర్తిచేయిండం వల్లే ఇప్పుడు నీరు ప్రవహిస్తోందని వివరించారు. ఈ విషయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కృషిని మరువలేమన్నారు. కృష్ణా జలాలను చూసినప్పుడల్లా ఈ ప్రాంత ప్రజలకు జగనన్న, మంత్రి పెద్దిరెడ్డి గుర్తుకువస్తారని తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

రామకుప్పం: ఆంధ్ర–కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం వెలుగు చూసింది. స్థానికుల కథనం.. కర్ణాటక సరిహద్దు బాలిరెడ్డికొత్తూరు గ్రామానికి చెందిన శివకుమార్(23) గత కొంతకాలంగా మండలంలోని అత్తికుప్పం గ్రామంలో అవ్వ ఇంట్లో ఉండేవాడు. మూడు రోజుల క్రితం అతను అత్తికుప్పం నుంచి బయటకు వెళ్లాడు. శివ సొంతూరికి వెళ్లి ఉంటారని బంధువులు విచారించగా, అతను అక్కడకు వెళ్లలేదని తెలుసుకున్నారు. పలుచోట్ల ఆచూకీ కోసం గాలించారు. ఈ క్రమంలో శనివారం అత్తికుప్పం–కర్ణాటక సామాజిక అటవీ ప్రాంతంలో శివ చెట్టుకు ఉరివేసుకుని ఉండడాన్ని పశువుల కాపరులు గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. కర్ణాటక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు కుప్పంలో కనకదాసు విగ్రహ ఆవిష్కరణ

కుప్పం: నియోజకవర్గంలో అధికంగా ఉన్న కురుబ కులస్తుల ఆరాధ్య దైవం కనకదాసు విగ్రహ కుప్పంకు గేట్ వేగా ఉన్న వంద పడకల ఆస్పత్రి కూడలిలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర విద్యుత్, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించే కురుబ కులస్తుల బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేశారు.

వైకుంఠ వైభోగం











పెద్దపంజాణి: గ్రామోత్సవం, పుంగనూరులో విశేషాలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారు, దేవళంపేటలో సింహవాహనంపై స్వామివారు, రామకుప్పం: విశిష్ట అలంకరణ, గుడుపల్లె: వజ్ర కిరీట అలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసస్వామి

గంగవరం: మండలంలోని వైష్ణవ ఆలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కీలపట్లలో టీటీడీ అనుబంధ శ్రీకోనేటి రాయస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు మిన్నంటాయి. వేకువ జామునే ఆలయంలో స్వామివారిని విశేష పూజలు, అలంకరణలు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం నుంచే భక్తుల రద్దీ నెలకొంది. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి స్వామివారి దర్శనార్థమై భారీగా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గోవింద నామాలతో కీర్తించారు. గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది. అర్చకులు దేవరాజాచార్యులు, హర్షాదీక్షితులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అన్నమాచార్య ట్రస్టు ఆధ్వర్యంలో అన్నమయ్య కీర్తనల కచేరి జరిగింది. కాగా నేడు ద్వాదశి సందర్భంగా ఉదయం ఆలయంలో స్వామివారి తిరుచ్చి సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర తెలిపారు.

రామకుప్పంలో..

రామకుప్పం: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు,విశిష్ట అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

రాయలపేటలో..

పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట శ్రీకోదండరామస్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. వేకువ జామున శ్రీసీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. అనంతరం విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తదుపరి ఉత్సవమూర్తులను పురవీధుల్లో విహరించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు సమర్పించారు.





గుడుపల్లె: ఉత్తర ద్వార దర్శనంలో గోవిందరాజుల స్వామి, ప్రత్యేక అలంకరణలో తిమ్మరాయస్వామి

కనమనపల్లెలో వజ్రాల అలంకరణ

గుడుపల్లె: మండలంలోని కనమనపల్లె గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీనివాసస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని వజ్రాల అలంకరణంతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. వేకువ జామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనంలో భక్తులకు స్వామివారిని దర్శించుకున్నారు. గరుడ వాహనంపై పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు జరిగింది. రాత్రి ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని ఎమ్మెల్సీ భరత్, దుర్గ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థప్రసాదాలు అందించారు.

వైకుంఠ ఏకాదశి పూజలు

పులిచెర్ల(కల్లూరు): వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవళంపేటలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సింహ వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలను అర్చకులు అందజేశారు.

వి.కోట మండలంలో

వి.కోట: పట్టణంలోని శ్రీరుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పుష్ప, విద్యుద్దీపాలంకరణతో నూతన శోభను సంతరించుకుంది. వేకువజాము 5 గంటలకు ఉత్తర ముఖ ద్వారం గుండా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వేలాది మంది భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏడు ముఖద్వారాలు, వినాయక స్వామి, శ్రీవేంకటేశ్వరస్వామి, గోవిందరాజస్వామి ప్రతిమలు కనువిందు చేశాయి. మండలంలోని కృష్ణాపురం పంచాయితీ మోట్లపల్లె శ్రీకోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఉత్తర ద్వారా నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు. ఊంజల్ సేవ నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పూజలు

పుంగనూరు: ముక్కోటి ఏకాదశి పూజల సందర్భంగా పట్టణంలోని శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ మునీంద్ర బాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయాన్ని, పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. వైకుంఠ ద్వారం ఏర్పాటు చేసి, స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. గోవింద నామస్మరణలతో ఆలయం భక్తిపారవశ్యమైంది. సత్యనారాయణస్వామి, గూడూరుపల్లె వద్ద గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఏడూరు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అభిషేకాలు, హోమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. వేలాది మంది వైకుంఠ ఏకాదశి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వేడుకగా ముక్కోటి

సదుం: మండలంలోని కొత్తపల్లె శ్రీవారి పాదక్షేత్రంలో ముక్కోటి ఏకాదశిని వేడుకగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. వేకువజాము నుంచి ఉత్తర వైకుంఠ ద్వారం గుండా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో గోవిందనామ స్మరణ, భజనలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

రామకుప్పంలో..

రామకుప్పం: వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పట్టణ సమీపంలో ఉన్న తిమ్మరాయస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, మహామంగళ హారతి చేపట్టి భక్తులను వైకుంఠ ద్వారంలో భక్తులను దర్శనానికి అనుమతిచ్చారు. భక్తులు తిమ్మరాయస్వామి దర్శనానంతరం గోవింద నామస్మరణతో వైకుంఠ ద్వారంలో ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.



పుంగనూరు: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తజన సందడి



సదుం: ప్రత్యేకాలంకారంలో వేంకటేశ్వరస్వామి



గంగవరం : భక్తులతో నిండిన కీలపట్ల ఆలయం

నేడు బాలోత్సవ పోటీలు

పలమనేరు: గంగవరం జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం పలమనేరు బాలోత్సవ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు తులసీనాథం నాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే పేర్లను నమోదు చేసుకున్న1400మంది పిల్లలకు 12 రకాల పోటీలను నాలుగు విభాగాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 200 మందికి బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలియజేశారు.

వరసిద్ధుని సేవలో జడ్జి



న్యాయమూర్తికి చిత్రపటం అందిస్తున్న ఏఈఓ

కాణిపాకం(యాదమరి): కాణిపాకంలో వెలసిన వరసిద్ధి వినాయక స్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటజ్యోతిర్మయి శనివారం దర్శించుకున్నారు. ఉదయం స్వామివారి దర్శనార్థం హైకోర్టు న్యాయమూర్తి విచ్చేయగా ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు.

హక్కులపై అవగాహన అవసరం

చిత్తూరు రూరల్: నగరంలోని పీవీకేఎన్ కళాశాలలో శనివారం జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. డీఎస్‌ఓ శంకరన్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని కోరారు. చట్టాల్లో వస్తున్న మార్పులను గమనించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ మోహన్‌బాబు, ప్రిన్సిపల్ జీవన జ్యోతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్‌ఓ శంకరన్

ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల సర్వే



సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

రామకుప్పం: మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని సంబంధించిన భూమిని శనివారం మండల సర్వేయర్ల బృందం సర్వే చేశారు. దశాబ్దాల కాలంగా ఆర్టీసీ బస్టాండ్ నిరూపయోగంగా ఉందని, దీనిపై చర్యలు తీసుకోవాలని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రెవెన్యూ, ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా బస్‌స్టేషన్‌ను సర్వే చేపట్టారు. రెవెన్యూ అధికారులు బస్టాండ్‌కు సంబంధించిన భూహద్దులను ఆర్టీసీ అధికారులకు చూపించారు. ఆక్రమణలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకుంటామని ఆర్టీసీ ఏఈ ప్రతాప్, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ

రొంపిచెర్ల: మిచాంగ్ తుపానుతో నష్టపోయిన రైతులకు సబ్సిడీతో వేరునశగ కాయలను జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. మిచాంగ్ తుపాను వలన గానుగచింత గ్రామ పంచాయతీలో 27 మంది రైతులకు చెందిన వేరుశనగ పంట దెబ్బతింది. దీంతో ప్రభుత్వం 22 క్వింటాళ్ల వేరుశనగ కాయలను మంజూరు చేసింది. ఈ విత్తనాలను 80 శాతం సబ్సిడీతో రైతులకు అందజేశారు. తుపాన్‌తో దెబ్బతిన్న పంటలకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇవ్వడం సంతోషకరమన్నారు. మళ్లీ రైతులు పంటలను సాగు చేసుకుని మంచి దిగుబడి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుధారాణి, సర్పంచ్ హేమలత, మాజీ ఎంపీటీసీ బాబు, వీఏఏ సుబ్రమణ్యం రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి

పచ్చదనం పెంపొందిద్దాం

పులిచెర్ల(కల్లూరు): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కల్లూరు హైస్కూల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు విరివిగా నాటారు. లయన్స్‌క్లబ్ జిల్లా క్రీడా విభాగం అధ్యక్షుడు లయన్ మహమ్మదాలీ మాట్లాడుతూ మొక్కలు విరివిగా నాటడంతో పచ్చదనంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. సభ్యులు వెంకసిద్దులు, రాజారెడ్డి, ఆర్ఎస్ రాజన్, రాజేంద్ర, రాజశేఖర్ పాల్గొన్నారు.



ఆడుదాం.. విజయపథాన నిలుద్దాం





పలమనేరు: క్రీడా పరికరాల పంపిణీ



పెద్దపంజాణి : విద్యార్థుల ర్యాలీ





రామకుప్పంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, గుడుపల్లెలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, బైరెడ్డిపల్లె: విద్యార్థుల మానవహారం

పలమనేరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం–ఆంధ్ర క్రీడాపోటీల్లో యువకులు ప్రతిభ చాటాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని కొత్తపేట సచివాలయంలో శనివారం ఆడుదాం–ఆంధ్రా క్రీడా పరికరాలను ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పలమనేరు పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్లు కోదండరామయ్య, చాన్మాకమాల్, రమేష్‌రెడ్డి, శ్యాంసుందర్‌రాజు, హేమంత్, హైదర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతం చేద్దాం

పెద్దపంజాణి: ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ రెడ్డెప్ప కోరారు. శనివారం హైస్కూల్ విద్యార్థులు, సచివాలయ సిబ్బందితో కలసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్‌లో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారి రవికుమార్, ఎంపీడీఓ అబ్దుల్‌రహీం, తహసీల్దార్ లోకేశ్వరరావు, ఎంఈఓలు గోపాల్‌రెడ్డి, తులసీరాం, ఈఓపీఆర్‌ఆర్డీ శారదాదేవి, ఏఓ భాస్కర్, సర్పంచ్ అఖిలా తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం

బైరెడ్డిపల్లె: గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పేర్కొన్నారు. బైరెడ్డిపల్లెలో శనివారం జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు ఆడుదాం ఆంధ్రపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెక్‌పోస్టు కూడలి వద్ద మానవ హారం నిర్వహించారు. ఎంఈఓలు సాయిలీల, సుబ్రమణ్యం, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి అన్ని సచివాలయాల పరిధిలో పోటీలు ప్రారంభ మవుతాయన్నారు. ఎంఈఓ నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: గుడుపల్లె క్రాస్ నుంచి గుడుపల్లె వరకు ప్రభుత్వం జూనియర్ కళాశాల, జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ చేశారు. అనంతర బస్టాండ్ ఆవరణలో మానవ హారంగా ఏర్పడ్డారు. మండల అధికారులు మాట్లాడుతూ ఆడుదాం–ఆంధ్ర వివరాలను తెలియజేశారు. ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీఓ తాజ్ మస్రూర్, ఈవోపీఆర్‌డీ శంకర్ ఎంపీవో లక్ష్మయ్య పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: మండల కేంద్రంలో అధికారుల ఆధ్వర్యంలో ఆడుదాం–ఆంధ్రాపై విద్యార్థుల ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలగురునాథ్, తహసీల్దార్ చిట్టిబాబు, ఎంపీడీఓ మహ్మద్ రఫీ, సీఐ లింగయ్య, ఈఓ యాదవపతి, ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

పుంగనూరు: గ్రామీణ క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఉద్యానవన శాఖాధికారి మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్, చైర్మన్ అలీమ్‌బాషా, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డితో కలసి శనివారం ఆడుదాం ఆంధ్రాపై పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీతారామన్, ఎంపీడీవో నారాయణ, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

సదుం: మండల కేంద్రంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మానవహారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంఈఓలు శ్రీరాములు, దామోదర, సర్పంచ్ ఉషారాణి, గౌరీకుమార్‌రెడ్డి, పీడీ కిశోర్ పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

రొంపిచెర్ల: ఆడుదాం–ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేయాలని విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో రాజేంద్ర, ఎంఈవోలు ఇందిర, శ్రీనివాసులు, సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, కార్యదర్శులు నాగరాజ, రవిచంద్రబాబు, నాయకులు కరీముల్లా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, రామ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

సోమల: ఎంపీడీఓ నాగరాజ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నుంచి శనివారం ఆడుదాం ఆంధ్ర ర్యాలీ అవగాహన నిర్వహించారు. సోమల సచివాలయం–1కు క్రీడా సామగ్రిని అందజేశారు. ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాసమోహన్, మండల స్పెషలాఫీసర్ శివకుమార్ రాజు ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రమణయ్య, నేతలు పీఎల్‌ఆర్ రాజారెడ్డి, సాంబయ్య, బగ్గిడి నాగరాజ, ఎంఈఓ శివరత్నమ్మ, ఏఓ సుధాకర్, ఏపీఓ దినకర్ బాబు, ఏపీయం శివయ్య తదితరులు పాల్గొన్నారు.



చౌడేపల్లె: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

కుప్పంలో.

కుప్పం: కుప్పం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో యువకులు పెద్దఎత్తున పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: ఆడుదాం ఆంధ్రాపై శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ ఆధ్వర్యంలో క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగరాజా రెడ్డి, పీడీ రామచంద్ర, ఈఓ సుధాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి జగదీశ్, పీఈటీ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



కుప్పం: ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ సుధీర్



పుంగనూరులో ర్యాలీ చేస్తున్న అధికారులు



రొంపిచెర్లలో విద్యార్థుల ర్యాలీ



సోమల: ర్యాలీలో ప్రజాప్రతినిధులు, అధికారులు